30.04_Thur-Tharanam 1-8.qxd 4/29/2024 7:47 PM Page 1




www.tharanam.net

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**మంగళవారం** ఏప్రిల్ 30,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - బహళ పక్షం
తిథి:సప్తమి రా2.49 వరకువారం:మంగళవారం(భౌమ్యవాసరే)నక్షత్రం:ఉత్తరాషాఢ రా1.36 వరక
యోగం:సాధ్యం రా8.14 వరకుకరణం:విష్టి మ2.49 వరకు తదుపరి బవ రా2.49 వరకువర్జ్యం:రా10.07 - 11.40 మరల తె.5.25నుండిదుర్ముహూర్తము:ఉ8.09 - 9.00మరల రా10.47 - 11.33అమృతకాలం:రా7.25 - 8.57రాహుకాలం:మ3.00 - 4.30
యమగండ/కేతుకాలం:ఉ9.00 - 10.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 204 వైఎస్ఆర్/కడప మంగళవారం,30 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 204 YSR/KADAPA Tuesday, 30 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ దుష్ప్రచారం

## రాహుల్‌పై అమిత్‌షా ధ్వజం



కాసర్‌ఘంజ్, ఏప్రిల్ 29 (తరణం బ్యూరో): బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నదని కేంద్ర హెూంమంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్‌షా అన్నారు.ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉన్న రిజర్వేషన్లను తమ పార్టీ తొలగించబోదని ఆయన పేర్కొన్నారు. ఇది మోదీ గ్యారెంటీ అని అమిత్‌షా చెప్పుకొచ్చారు. యూపీలోని కాసర్‌ఘంజ్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో సహా ఆ పార్టీ ఇతర నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. 'బలహీన వర్గాల పేరుతో రాహుల్ బాబా అబద్ధాలను వ్యాప్తి చేస్తున్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తే, దేశంలో రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ దుష్ప్రచారం చేస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు

## సిబ్బంది ఉన్నా ఇంటింటికీ పింఛను ఎందుకివ్వరు:

### చంద్రబాబు



గూడూరు: ఏప్రిల్ 29 (తరణం బ్యూరో)వైకాపా కుట్రలు, కుతంత్రాల్లో అధికారులు కూడా భాగస్వామ్యం కావడం దురదృష్టకరమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. పింఛన్ల నగదును బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామంటున్నారనిమండుటెండల్లో వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పడం సబబా అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లా గూడూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్లు ఇవ్వాలని తాము గట్టిగా డిమాండ్ చేశామని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రభుత్వ సిబ్బంది ఉన్నా ఇంటింటికీ పింఛను ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. ఎన్నికల అధికారులు చెప్పినా రాష్ట్ర అధికారులు వినే పరిస్థితి లేకుండా పోయిందని.. కుంటి సాకులతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. ఒక పార్టీ, ఒక వ్యక్తి ప్రయోజనాల కోసం పనిచేసే అధికారులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. పింఛను తీసుకునేందుకు వెళ్లే క్రమంలో ఏ ఒక్కరు చనిపోయినా రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని హెచ్చరించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలని.. తప్పుడు రాజకీయాలు చేసి నాటకాలు ఆడొద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. "బ్యాంకుల్లో నగదు జమ చేస్తే తీవ్రమైన ఎండలో వృద్ధులు ఎలా వెళ్తారు?గత నెలలో సచివాలయాల చుట్టూ తిప్పించారు.. ఇప్పుడు బ్యాంకుల చుట్టూ తిప్పిస్తున్నారు. కుంటిసాకులతో వృద్ధులను ఇబ్బంది పెడుతున్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు లేవని గత నెలలో చెప్పారు.. అప్పుడు లేని వివరాలు ఇప్పుడెలా వచ్చాయి?" అని చంద్రబాబు నిలదీశారు.

# నవాబులు, సుల్తాన్‌ల అరాచకాలపై మౌనమా:

### రాహుల్‌పై మోదీ ధ్వజం



బెళగావి: ఏప్రిల్ 29 (తరణం బ్యూరో) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. రాజులు, మహారాజులను అవమానించిన ఆయన.. బుజ్జగింపు రాజకీయాల కోసం నవాబులు, నిజాంలు, సుల్తానుల అరాచకాలపై మౌనంగా ఉన్నారని అన్నారు.బెళగావిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకొని దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటాలకు సంబంధించిన పుస్తకాలను కాంగ్రెస్ రాయించిందన్నారు.'కాంగ్రెస్ యువరాజు నేటికీ ఆ పాపాలను కొనసాగిస్తున్నారు. రాజులు, మహారాజులు పేదల భూములను ఆక్రమించారని ఆయన (రాహుల్) ఆరోపించారు. తద్వారా ఛత్రపతి శివాజీ మహారాజ్, కిట్టూరు రాణి చెన్నమ్మ వంటి మహానుభావులను అవమానించారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసమే అటువంటి ప్రకటనలు చేశారు. కానీ, దేశ చరిత్రలో నవాబులు, నిజాంలు, సుల్తానులు, బాద్‌షాలు చేసిన దౌర్జన్యాలపై మాత్రం ఆయన నోరు మెదపలేదు' అని మోదీ విమర్శించారు.మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అణచివేతల గురించి రాహుల్ మరచిపోయారన్న మోదీ.. ఎన్నో దేవాలయాలను అపవిత్రం చేసి, ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అటువంటి వ్యక్తిని ప్రశంసించే వారితో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకోవడం విచారకరమన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన దాడులు సిగ్గుచేటన్నారు. ఇవి కర్ణాటక కీర్తిని దిగజారుస్తున్నాయని అన్నారు.

# మోదీజీ.. ఇంకా మౌనమేనా?: ప్రజ్వల్ అభ్యంతరకర వీడియోలపై ప్రియాంకగాంధీ



బెంగళూరు: ఏప్రిల్ 29 (తరణం బ్యూరో)జేడీఎస్ నేత, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెబుతున్న అసభ్యకర వీడియోల వ్యవహారం కర్ణాటక రాజకీయాల్లో దుమారం రేపుతోంది.సార్వత్రిక ఎన్నికల సమయంలో వెలుగుచూసిన ఈ ఘటనపై సొంత పార్టీనుంచే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని జేడీఎస్ ఎమ్మెల్యే శరణ్‌గౌడ కందుక్కూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ అగ్రనాయత్వానికి లేఖ రాశారు. "ఆ వీడియోలు ఇబ్బందికరంగా పరిణమించాయి. అవి పార్టీతో పాటు మీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి" అని దేవెగౌడకు రాసిన లేఖలో పేర్కొన్నారు. అలాగే ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేతలు భాజపాపై విమర్శలు గుప్పిస్తున్నారు."ఆయనపై భుజం మీద చేయివేసి ప్రధాని ఫొటో దిగారు. 10 రోజుల కిందట స్వయంగా ప్రచారంలో పాల్గొన్నారు. వేదికపైనే ప్రశంసించారు. ఇప్పుడు ఆ కర్ణాటక నేత విదేశాలకు పారిపోయారు. ఈ ఘోరాల గురించి తెలిసిన తర్వాత తీవ్ర ఆవేదన కలుగుతోంది. ఎందరో మహిళలు జీవితాలు నాశనం అయ్యాయి. ఇప్పుడు కూడా మోదీ మౌనంగా ఉంటారా..?" అని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. "ఇంకా జేడీఎస్‌తో భాజపా ఎందుకు పొత్తు కొనసాగిస్తోంది..? ఈ ఘటనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు" అని హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.ఇదిలా ఉంటే.. ఇదే విషయమై గత డిసెంబర్‌లో రాష్ట్ర యూనిట్‌కు తాను లేఖ రాసినట్లు తాజాగా భాజపా నేత దేవరాజె గౌడ వెల్లడించారు. దాదాపు 3వేల అభ్యంతరకర వీడియోలున్న పెన్‌డ్రైవ్ తనకు అందిందని చెప్పారు. వాటిని ఉపయోగించి ప్రజ్వల్ పలువురు మహిళలను బ్లాక్ బెయిల్ చేసేవారని ఆరోపించారు. జేడీఎస్ చీఫ్ దేవెగౌడ కుటుంబంలోని చాలామంది వ్యక్తులపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇదే తరహా పెన్‌డ్రైవ్ కాంగ్రెస్ జాతీయ నాయకుల వద్ద కూడా ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. " జేడీఎస్‌తో పొత్తుపెట్టుకొని, హాసన నుంచి ఆ పార్టీ అభ్యర్థిని పోటీలో ఉంచితే.. వీడియోలను అస్త్రాలుగా ఉపయోగించుకుంటారు. రేపిస్టులతో పొత్తు పెట్టుకున్న పార్టీగా మనకు విమర్శలు వస్తాయి. ఇది మన పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది" అని అందులో ఆందోళన వ్యక్తం చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా హసన్ స్థానం నుంచి ప్రజ్వల్ మరోసారి బరిలో దిగారు. ఏప్రిల్ 26నే ఈ స్థానానికి పోలింగ్ ముగిసింది. అయితే.. పోలింగ్‌కు ముందు నుంచే ప్రజ్వల్‌కు సంబంధించినవిగా చెబుతున్న అసభ్యకర వీడియోలు హసన్ జిల్లాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ పరిణామాల మధ్య ఆయన దేశం విడిచి వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ప్రజ్వల్ విషయంలో ప్రభుత్వం దర్యాప్తు చేస్తోందని, తప్పు చేస్తే శిక్ష తప్పదని మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి. కుమారస్వామి తెలిపారు. అతడు విదేశాలకు వెళ్లడంలో తన ప్రమేయం లేదన్నారు.

# కెనడా ప్రధాని ట్రూడో సమక్షంలో.. 'ఖలిస్థానీ' నినాదాలు



టోరంటో: ఏప్రిల్ 29 (తరణం బ్యూరో)కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రసంగిస్తుండగా.. కొందరు ఖలిస్థానీ అనుకూల నినాదాలు చేశారు. 'ఖల్సా' దినోత్సవాల్లో ఈ పరిణామం చోటుచేసుకోవడం కలకలం రేపింది.టొరంటోలో ఆదివారం ఖల్సా డే పరేడ్ నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాని ట్రూడోతో పాటు ప్రతిపక్ష నేతలు కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిక్కు కమ్యూనిటీని ఉద్దేశించి ట్రూడో ప్రసంగిస్తుండగా కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు నినాదాలు చేయడం వివాదాస్పదంగా మారింది. ప్రధాని మాట్లాడుతుండగా వారు 'ఖలిస్థానీ జిందాబాద్' అని అరుస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే, ట్రూడో వారిని పట్టించుకోకుండా తన ప్రసంగాన్ని కొనసాగించారు. "సిక్కుల హక్కులు, స్వేచ్ఛను మేం ఎల్లప్పుడూ రక్షిస్తాం. మీరు స్వదేశంలోని మీ కుటుంబసభ్యులను చూసేందుకు వీలుగా భారత్, కెనడా మధ్య విమాన రాకపోకలను మరింత పెంచేందుకు కృషి చేస్తాం" అని ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు.ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ గతేడాది ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న విషయం తెలిసిందే. దీనిపై కెనడా దర్యాప్తు చేపట్టగా.. ఈ ఆరోపణలను దిల్లీ తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలోనే ఇటీవల అట్టావాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మను లక్ష్యంగా చేసుకుని కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు.. భారత వ్యతిరేక నినాదాలు చేయడం కలకలం రేపింది.

# వైకాపా ఫ్యాన్ రెక్కలు ఊడిపోయాయి.. కూటమిదే విజయం:

### పవన్‌కల్యాణ్



పిఠాపురం: ఏప్రిల్ 29 (తరణం బ్యూరో)వైకాపా వ్యతిరేక ఓటు చీలనివ్వనని ముందు నుంచే చెబుతున్నానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో ఆయన రోడ్‌షో నిర్వహించారు.గొల్లప్రోలు మండలం చందుర్తి కూడలి నుంచి వన్నెపూడి కూడలి వరకు పవన్ ర్యాలీ కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలోని కొన్ని పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. కేంద్రం సహకారం లేకుండా కొన్ని పనులు సాధ్యం కావు. వైకాపా ఫ్యాన్ రెక్కలు ఊడిపోయాయి. ఆ పార్టీ ఓటమి ఖాయం.. ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుంది. నీటి సమస్య లేకుండా ఉండాలంటే ప్రాజెక్టులు పూర్తి కావాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున జనసేన, తెదేపా, భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

30.04_Thur-Tharanam 1-8.qxd 4/29/2024 7:47 PM Page 2



# అన్ని వర్గాలకు ప్రజల కు మేలు చేకూర్చేలా వైసిపి మేనిఫెస్టో.

### మహిళలకు పెద్దపీట వేసిన సియం జగన్.
### చెప్పింది చేయడమే జగనన్న నైజం.
### వైసిపి నాయకులు .

మదనపల్లె ఏప్రిల్ 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నివర్గాల వారికి మేలు చేకూర్చేలా వైయస్సార్ కాంగ్రెస్ మేనిఫెస్టో ఉందని, జగన్మోహన్ రెడ్డి శనివారం విడుదల చేసిన మేనిఫెస్టోలో అక్క చెల్లెమ్మలకు పెద్దపీట వేశారని మదనపల్లె వైసిపి అభ్యర్థి నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి లు స్పష్టం చేశారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన వైయస్సార్ చేయూతను రెండింతలు పెంపు, అమ్మఒడి పెంపు, సున్నా వడ్డీ రుణాలు పెంపు ఇలాగా ప్రతి పథకాన్ని రెండింతలు చేసి వైసిపి మేనిఫెస్టోను విడుదల చేయడం శుభపరిణామమ న్నారు. జగన్ చెప్పాడు అంటే చేస్తాడంతే అంటూ వెల్లడించారు. ప్రజా యోగ్యమైన మేనిఫెస్టోను వైసిపి విడుదల చేసిందని చెప్పారు. ఏది చేయగలమో అదే చెబుతారని వివరించారు. డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ చేయూత కింద అక్క చెల్లెమ్మలకు ఇచ్చే రూ.75 వేల సాయాన్ని సంవత్సరానికి రూ.లక్షా యాభై వేలకు పెంచి వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశారని కొనియాడారు. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారం కోసం ఎన్నో ఎత్తులు, జిత్తులు వేస్తారని ఆయన్ను ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ప్రజలు ఎంతో అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఏపీ ఎండిసీ చైర్ పర్సన్ షమీం అస్లాం మాట్లాడుతూ జగన్ మాట ఇచ్చారా చేస్తాడు అంతే ఇక వెనుతిరిగే ప్రసక్తే లేదని తెలిపారు. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా భావించే జగన్ ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు ఎంత దూరమైనా వెళ్తారని, ఎంత కష్టమైనా పడతారని తెలిపారు. మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు మాత్రం






అధికారం కోసం అలవికాని హామీలను, గుప్పించి ఆ తరువాత మేనిఫెస్టోను కూడా కనబడకుండా చేస్తాడని ఎద్దేవా చేశారు. ఆ విషయాన్ని 2014లో ఆయన గెలిచిన తరువాత అందరూ గమనించారన్నారు. అధికారం చేపట్టాక వాటిని అమలు చేయకుండా, నెట్లో కూడా లేకుండా మాయం చేసే పరిస్థితి మనం చూశామన్నారు. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండి వైసీపీకి ఓటేసి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, నూర్ అజాం, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, సిటియం సర్పంచ్ ఆనంద పార్థసారధి, కొత్తపల్లి సర్పంచ్ మహేష్ బాబు, పోతపోలు సర్పంచ్ ఈశ్వరయ్య, యువ నాయకులు గువ్వల నాగరాజ రెడ్డి మరియు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మదనపల్లె నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా చమర్తి సురేష్ రాజు



రాజంపేట. ఏప్రిల్. 29 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో రాజంపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు ని మదనపల్లె ఎన్నికల సమన్వయకర్తగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నియమించడ జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన మదనపల్లి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త సురేష్ రాజు మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి,ఎన్నికల సమన్వయకర్తగా నియమించినందుకు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి,మా యువనేత నారా లోకేష్ బాబు కి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు కి,జోన్ -4 ఇంచార్జ్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామా గోపాల్ రెడ్డి కి,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుకి ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# వైకాపా ప్రకటించిన మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఉపయోగం లేదు.

### గూడూరు అభ్యర్థి సునీల్ కుమార్

నెల్లూరు ఏప్రిల్ 29(తరణం బ్యూరో )చిల్లకూరులోని టిడిపి నాయకులు తానంకి నానాజీ నివాసంలో... మండలంలోని పారిచర్ల వారిపాళెం, గూడూరు మండలంలోని విందూరు గ్రామానికి చెందిన మైనారిటీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ తదితరులు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన నాయకులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ... వైకాపా ప్రకటించిన మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదన్నారు. టిడిపి అదినేత చంద్రబాబు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పదకాలు ప్రజల్లో ఆదరణ పొందాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి గెలుపుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన కోరారు. ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చాన్ బాషా, ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సైదాపురం లో పోలింగ్ కేంద్రాలను పరిశీలన శిక్షణ కలెక్టర్ పావని



నెల్లూరు ఏప్రిల్ 29(తరణం బ్యూరో )సైదాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లనుతిరుపతి శిక్షణ కలెక్టర్ మరియు ఎన్నికల అధికారిణిపావనిపరిశీలించారు. సైదాపురం,రామసాగరం గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతులపై ఆమె ఆరా తీశారు. పోలింగ్ రోజునఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా మంచినీటి వసతి, ఇతరవసతులు సమకూర్చాలని శిక్షణ కలెక్టర్ పావని.. బీ.ఎల్.ఓలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉప తహసిల్దార్ అనూరాధ, బీ.ఎల్.ఓలు హైమావతి, సూర్య. రఘు,జోష్ణ .పవన్ కల్యాణ్.నరేష్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కురవంకలో వైసీపికి వెల్లు వెత్తిన ప్రజాభిమానం.

### నిస్సార్ అహ్మద్, సర్పంచ్ చలపతి
### చిత్రపటాలకు పాలాభిషేకం.
### ప్రత్యేక ఆకర్షణగా ఛీనీ కాయల గజమాల.

మదనపల్లె ఏప్రిల్ 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : సంక్షేమ పథకాల రథ సారథికి మరోసారి పట్టం కట్టాలని కురవంక పంచాయతీలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ లు కోరారు. కురవంక పంచాయతీలో సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఎన్నికల ప్రచారానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్, కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాస్, ఏపి ఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా కిరణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. చీని కాయలతో ఏర్పాటు చేసిన గజమాలతో క్రైన్ సహాయంతో స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల ప్రచారరథంపై ర్యాలీగా వెళ్లారు. గత సంక్షేమ పథకాలతోపాటు నూతనంగా విడుదల చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రతి ఇంటికి మంచి జరిగింటేనే ఓటు వేయండని సీఎం జగన్మోహన్ రెడ్డి కోరుతున్న విషయాన్ని ప్రజలకు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కురువంక పంచాయతీలో సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి జరిగిందని నాయకులు కొనియాడారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మంచి జరగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహ్మద్, ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి శేఖర్ రెడ్డి, ముబీనా సలీం,



ఈశ్వర నాయక్, రేణుక, మాజీ సర్పంచ్ బయ్యా రెడ్డి,జాన్ బాబు, రామిరెడ్డి గారిపల్లి రజిని కుమార్, పొన్నిటి పాలెం రాజు, పొన్నెటి పాలెం చలపతి, బుల్లెట్ షఫీ, వినుతా బాయి, మాజీ సైనికుడు చిపల్లి మల్లికార్జున రెడ్డి, పొన్నిటి పాళ్యం రాజు, చిప్పిలి చిన్న, చిప్పిలి భయ్యా రెడ్డి, నాగిరెడ్డి, బివైఎస్ పునీత్, సుధాకర్, నవీన్, దేగల నిరంజన్, దేగల శ్రీధర, శేఖర్, ఇమ్రాన్, కురవంక కుమార్, కైఫ్ మోహనలతోపాటు వైసిపి పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ఆంధ్రుల ముద్దు బిడ్డ శ్రావణి.

### ఏ.పి. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్
### స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. ముని
### గోపాల కృష్ణ, ధనలక్ష్మీ.



మదనపల్లి ఏప్రిల్ 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పలితాలలో మదనపల్లె కు చెందిన శ్రావణి 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యాకుసుమమని జర్నలిస్ట్ జానం శ్రీనివాసులు ముద్దుల బిడ్డ ప్రతిభకు గుర్తింపుగా ఏ.పి. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్. ముని గోపాల కృష్ణ మరియు రిటైర్డ్ డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మీ లు బాలికను శాలువతో సన్మానించారు. అలాగే చదువులో రాణించడానికి ప్రోత్సహించిన విద్యార్థిని తండ్రి జర్నలిస్ట్ జానం శ్రీనివాసులు ను అభినందించారు. తల్లి తండ్రులు సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోనే శ్రావణి597 మార్కులు సాధించి, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఆదర్శం గా నిలిచిందని కొనియాడారు. భవిష్యత్తు లో శ్రావణి రాష్ట్ర, జాతీయ స్థాయితో ఉన్నత స్థాయికి చేరు కోవాలని ప్రొఫెసర్ శ్రీని వాసులు, డాక్టర్ గొల్ల పూడి తిరుపతి రావు, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, మరియు రిటైర్డ్ ప్రిన్సిపాల్ మునిరత్నమయ్య, శకుంతలమ్మ అకాంక్షిస్తూ అభినందించారు.

# శ్రీ షిరిడి సాయిబాబా సచ్చరిత్ర జ్ఞాన యజ్ఞ సప్తాహ ప్రవచనాలు ప్రారంభం.

### ఉభయ రాష్ట్రాల సాయి దత్త ప్రచారకులు
### శ్రీశైలం సాయి దాస్.

మదనపల్లి ఏప్రిల్ 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం స్థానిక శ్రీకృష్ణ కల్యాణ మండపం నందు సోమవారం నుంచి శ్రీ షిరిడి సాయిబాబా సచ్చరిత్ర జ్ఞాన యజ్ఞ సప్తాహ ప్రవచనాలు ప్రారంభమైనట్లు ఉభయ రాష్ట్రాల సాయి దత్త ప్రచారకులు శ్రీశైలం సాయి దాస్ ప్రకటించారు. సోమవారం స్థానిక శ్రీ కృష్ణ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ 29 వ తేది నుండి మే 5 వ తేది వరకు ఏడు రోజులు పాటు ప్రథమంగా సాయి దాస్ అధ్యక్షతన లోక కళ్యాణార్థం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రవచనాలు కొనసాగు తాయని వెల్లడించారు. ఇందులో భాగంగా సాయి దత్త స్తవన మంజరి పారాయణం, శ్రీ సాయి చాలీసా, సాయి నామ సంకీర్తన కొనసాగుతాయని వెల్లడించారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీ షిరిడి సాయిబాబా లోని మానవత్వం గురు తత్వం దైవత్వం పై ప్రవచనాలు కొనసాగాయి. మంగళవారం సాయిబాబా లోని విశిష్ట అమృత ప్రేమ స్వరూపాలు పై ప్రవచనాలు కొనసాగ నున్నాయి. సనాతన ధర్మ నిర్మాతలు చూపించిన సన్మార్గంలో పయ నించడానికి గాను భక్తి మార్గాన్ని, జ్ఞాన మార్గాన్ని అనుసరిస్తూ సత్యాన్ని తెలుసుకునే మార్గంలో కలసి పయనిద్దామని పిలుపునిచ్చారు. ఈ సత్సంగ్ కార్యక్రమంలో భక్తులంతా భాగస్వాములు కావాలన్నారు. సర్వదేవతా స్వరుపులైన సాయినాధుని పరిపూర్ణ అనుగ్రహ ఆశీర్వాదం కోసం ఈ ఆధ్యాత్మిక





కార్యక్రమంలో భాగస్వాములై సాయి కృపా కటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో సాయి భక్తులు జె. రెడ్డెప్ప, ఎస్ వి రమణ, వర లక్ష్మి, నాగరాజు, మోడెం శ్రీనివాస రావు లు పాల్గొన్నారు.

30.04_Thur-Tharanam 1-8.qxd 4/29/2024 7:47 PM Page 3



# ఎన్టీఆర్ కాలనీలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారం





(అనకాపల్లి.ఏప్రియల్29, తరణం ప్రతినిధి)స్థానిక గవరపాలెం ఎన్టీఆర్ కాలనీలో కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ సీఎం రమేష్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం విస్తృతంగా చేసిన తెలుగుదేశం పార్టీ 23వ వార్డు అధ్యక్షులు బొద్దేడ మురళి కార్యదర్శి బుద్ధ ఈశ్వరరావు జనసేన నాయకులు సూరిశెట్టి రాముడు కొణతాల రాముడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెమినీ సురేష్ విచ్చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు,మంచివాడు,సౌమ్యుడు అయినటువంటి కొణతాల రామకృష్ణ,సీఎం రమేష్ గెలిపించుకుంటే అనకాపల్లి అభివృద్ధి పదములో నిలుస్తుందని, కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు మీకు నేరుగా అందుతాయని జెమిని సురేష్ బొద్దేడ మురళి అన్నారు.ఈ కార్యక్రమంలో రాపేటి సత్యనారాయణ బుద్ధ లక్ష పదివేలు కిల్లంపల్లి కుమార్ శరగడం శంకర్,బుద్ధ మనోహర్ విల్లూరి ప్రసాద్ ద్రాక్షారపు భాస్కరరావు,బుద్ధ అయ్యప్ప ప్రసాద్,కొణతాల బుజ్జి మహిళలు పాల్గొన్నారు.

# టిడిపి చేపట్టే సూపర్ ఫిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు

## మాజీ ఎమ్మెల్యే సతీమణి సంధ్యారాణి



నెల్లూరు ఏప్రిల్ 29(తరణం బ్యూరో )చిల్లకూరులోని గొల్లపాళెం ప్రాంతంలో టిడిపి నాయకులు దాసరి రాము అద్వర్యంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణికి నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు.పలువురు యాదవులు ఆమెకు గొర్రె పిల్లను అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టిడిపి చేపట్టి సూపర్ సిక్స్ పదకాల కరపత్రాలు ప్రజలకు అందజేసి టిడిపిని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...వైకాపా ప్రకటించిన మేనిపెస్టో ప్రజలకు ఆమోదయోగ్యమైంది కాదన్నారు...టిడిపి చేపట్టే సూపర్ సిక్స్ పదకాలతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.వైకాపా పాలనలో ఎలాంటి అభివృద్ధి లేదని, కేవలం టిడిపి హయాంలో జరిగిన అభివృద్దే కనిపిస్తోందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆమె వివరించారు. ఇంకామరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తానంకి నానాజీ, పట్టాభిరామి రెడ్డి, రామచంద్రా రెడ్డి,మాజీ సర్పంచి రామ్మూర్తి, నవీన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆకేపాటి అమరనాథరెడ్డి సమక్షంలో వైకాపాలో చేరిన తెలుగు యువత పార్లమెంట్ ఉపాఅధ్యక్షులు సుదర్శన్



రాజంపేట/ నందలూరు.ఏప్రిల్. 29 (తరణం ప్రతినిధి)రాజంపేట శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నందలూరు మండలం అరవపల్లెకు చెందిన తెలుగు యువత రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాపు యువనేత కొండిశెట్టి సుదర్శన్.టిడిపి పార్టీలో గుర్తింపు గౌరవం లేక పార్టీలో ఇమడదలేక, జగనన్న ప్రభుత్వ విధి విధానాలు నచ్చి అమరన్నను ఎమ్మెల్యేగా,ఎంపీగా మిథున్ రెడ్డి అన్ను గెలిపించుకోవడానికి సోమవారం అమర్నాథ్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది సుదర్శన్ లో తెలిపారు.ఈ కార్యక్రమంలో నందలూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆనాల మధు యాదవ్, ముమ్మడిశెట్టి సుధాకర్, జిల్లా మైనారిటీ విభాగ ప్రధాన కార్యదర్శి, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు తదితరులు పాల్గొన్నారు.

# మే 5న టిడిపి రోడ్డు షో నిర్వహణ



ఒంటిమిట్ట ఏప్రిల్ 29 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జేఎస్పి కోటములు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కు మద్దతుగా ఒంటిమిట్ట మండలంలో ఏప్రిల్ 30వ తేదీ నుండి ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల ఇన్చార్జి సుగవాస శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని మాజీ కళ్ళు గీత కార్పోరేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నేత కొమర వెంకట నరసయ్య అన్నారు. ఆయన ఒంటిమిట్టలో సోమవారం మాట్లాడుతూ ఏప్రిల్ 30వ తేదీ దర్జీపల్లి, గొల్లపల్లి, దవంతరం పల్లి లోను, మే 1న ఇబ్రహీంపేట, వెంకటయ్య పల్లె, గంగ పేరూరు, చిన్న కొత్తపల్లి, పెద్దకొత్తపల్లి లో ప్రచారం ఉంటుందన్నారు. మే 2 న గుంటి గారి పల్లి, కోన రాజు పల్లి, అమ్మవారి పల్లి, మంటపంపల్లి గ్రామాలలోనూ, మే 3వ సీతాపురం, గొల్లపల్లి, రాచపల్లిలో ప్రచారం ఉంటుందన్నారు. మే 4న నడింపల్లి, పోలు బుచ్చయ్య గారి పల్లి, చెర్లోపల్లి,నరవకాటుపల్లి, రైల్వే స్టేషన్, భోగేపల్లి, గ్రామాలలో ప్రచారం ఉంటుందన్నారు. మే 5న రోడ్ షో నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 6వ తేదీ ఎస్టీ కాలనీ, మరుకుదుపల్లి, బోయపల్లి, కోటిక వారి పల్లి, చేనువారిపల్లి, మాదిగ పల్లి, గాండ్లపల్లి, బోటు కింద పల్లి, కోమటి వారి పల్లి, పత్రపల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నేతలు కార్యకర్తలు, అభిమానులు ప్రచార కార్యక్రమంలో పాల్గొనాలని, ఎన్నికల ప్రచారాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేలా చూడాలని వారు కోరారు.

# సకల జనుల సంక్షేమమే జగన్ లక్ష్యం

## వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి



రాజంపేట.ఏప్రిల్. 29 (తరణం ప్రతినిధి)సకల జనుల సంక్షేమమే వైయస్ జగన్ మోహన్ రెడ్డిని లక్ష్యం అని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అకేపాటి అమర్ నాథరెడ్డి అన్నారు. సోమవారం రాజంపేట మండలం యం.జి.పురం గ్రామ పంచాయితీ ఇసుక పల్లి గ్రామం లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అకేపాటి అమర్ నాథ రెడ్డి, ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి అమర్నాథ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం 130 సార్లు బటర్ నొక్కారని ఈసారి ఈ జరగబోవు ఎన్నికలలో మనము రెండు బటన్లు నొక్కుదాము అని ఒకటి పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి,రెండవది అసెంబ్లీ అభ్యర్థి అయినా నాకు రెండవ బటన్ ఫ్యాన్ గుర్తు పైన నొక్కలన్నారు. రాజంపేట నియోజకవర్గంలోని ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి అత్యదిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆకే పార్టీ అమరనాథరెడ్డి సోదరుడు అకేపాటి మురళి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్ రెడ్డి ,చొప్పా యల్ల రెడ్డి, యోగీశ్వర్ రెడ్డి, భాస్కర్ రాజు, వేణు గోపాల్ రెడ్డి,రామ మోహన్ నాయుడు, తాళ్లపాక ఎంపీటీసీ మధు, మాజీ ఎంపీటీసీ శేఖర్ రాజు, మున్సిపల్ కౌన్సిలర్ పెంచలయ్య నాయుడు,స్థానిక నాయకులు భరత్ రెడ్డి, పిడుగు నారాయణ రెడ్డి,రాజా మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, సుధాకర్ రెడ్డి, సందీప్ రాజు,ఎంపీటీసీ మధు,మాజీ ఎంపీటీసీ రెడ్డయ్య,కొట్టం శ్రీను, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతో నే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

## కూటమినేతలు:హరిప్రసాద్,అతికారి కృష్ణ,జానకిరామ్





సిద్ధవటం ఏప్రిల్ 29 ( పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి )తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్,తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ రాజకీయ పరిశీలకుడు అతికారి కృష్ణ,టిడిపి నాయకులు సుగవాసి జానకిరామ్ లు పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని బొగ్గిడివారిపల్లి గ్రామ పంచాయతీ లోని నిర్మల్ గిరి కాలనీ, చాముండేశ్వరి పేట గంగానగర్, కొమ్మనాయనిపల్లి బొగ్గుడి వారి పల్లె,గ్రామాలలో రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు స్థానిక టిడిపి నాయకులు కుప్పాల వెంకటసుబ్బయ్యతో కూటమి నాయకులు బండారు రాజగోపాలయ్య,సుగవాసి శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్సీ తనయుడు విష్ణు స్వరూప్, విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీచేస్తూ, ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రానున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమే నని వివరించారు. మహిళలు అడుగు అడుగున స్వాగతం పలికి మంగళ హారతులు ఇస్తూ పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, వృద్దులకు,4000 /రూపాయలు పెన్షన్, 18,సంవత్సరాల పైబడిన మహిళలకు నెలకు 1500/రూపాయలు, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి,3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు, జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, కార్యదర్శి, నాగ ముని రెడ్డి, మాజీ ప్రిన్సిపల్ రాజగోపాలయ్య, ఆసుపత్రి సలహా కమిటీ మెంబర్ మల్లువెంకట సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డిపార్లమెంట్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు, రాజశేఖర్ యాదవ్, రాజంపేటనియోజకవర్గ యువ నాయకుడుదారపునేని రాజనాయుడు, వాణిజ్య అధికార ప్రతినిధి, చలపాటి చంద్ర, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, పాల కొండయ్య, సిద్దారెడ్డి, ప్రసాద్ నాయుడు, జింక శివ పొట్ట, శివ ఎన్డీఏ కూటమి సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మర ప్రచారం.

## బిసి సెల్ టిడిపి నియోజక వర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య.





మదనపల్లి ఏప్రిల్ 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలంలోని కొత్తవారి పల్లి పంచాయతీ, గౌడసాని వారిపల్లి మరియు స్థానిక నీరుగట్టు వారి పల్లె రామిరెడ్డి లేఔట్ నందు రజక సంఘం నాయకులతో రాష్ట్ర రజక సంఘాల ఉపాధ్యక్షుడు మరియు మదనపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ముసలికుంట నాగయ్య సమావేశమై ఉమ్మడి పార్టీ ల ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు గెలుపుకోసం ప్రచారం సాగించారు. ఆదివారం మరియు సోమవారం మదనపల్లి నియోజక వర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ముమ్మర ప్రచారం లో భాగంగా ప్రజలను కలుసుకొని కరపత్రాలు అందిస్తూ ప్రజల శ్రేయస్సు కోసం సూపర్ సిక్స్ పథకాలు ను వివరిస్తూ ఓటర్లు ను ఆకట్టు కొన్నారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. దేశంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పాటు తథ్యమని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రం అప్పుల ఊబి నుండి బయట పడాలంటే టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయితేనే సాధ్యమన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే, సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంటులో గళం విప్పాలన్న అది ఉమ్మడి పార్టీల అభ్యర్థులతోనే జరుగు తుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి దూసుకు పోయాయని, వైకాపా మేనిఫెస్టోతో ప్రభుత్వ వైఖరి తేటతెల్ల మైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సాధికార కమిటీ మెంబర్ రామ్మూర్తి, మదనపల్లి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, రజక సంఘం నాయకులు శివయ్య గౌడ, సానివారిపల్లి రజక సంఘం నాయకులు భాస్కర, గోపాల్, చలపతి, అమర, సుధాకర, లోకేష్ రజకులు పాల్గొన్నారు.

30.04_Thur-Tharanam 1-8.qxd 4/29/2024 7:47 PM Page 4



# రాజంపేట ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల ప్రచార రోడ్ షో



సిద్దవటం ఏప్రిల్ 29(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి,వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి, మండల ఇన్చార్జి మేడా మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్నికల ప్రచార రోడ్ షో నిర్వహించారు. వారికి స్థానిక నాయకులు కార్యకర్తలు గజమాలలతో, శాలవాలలతో ఘన స్వాగతం పలికారు బాణాసంచా కాల్చి పూల వర్షం కురిపించారు అనంతరం కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రచార రథంపై ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి, వైసీపీ మండల ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి లు రోడ్ షో నిర్వహించారు ఈ రోడ్ షో మూలపల్లె నుంచి ప్రారంభమై సంటిగారిపల్లె,మాచుపల్లి,టక్కోలు,కడపపాయపల్లె,లింగంపల్లి, పోన్నవోలు కొత్తపల్లి,జ్యోతి గొల్లపల్లి, జ్యోతి,వంతాటిపల్లి,ఎస్ రాజంపేట,సిద్ధవటం,వెలుగుపల్లి వరకు కొనసాగింది. భారీ ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# తేదేపాను గెలిపించండి

## - మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 29(తరణం విలేఖరి) :గడిచిన నాలుగున్నర సంవత్సరాల అరాచక పాలనకు స్వస్తి చెప్పాలంటే మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తేదేపాను అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుకు అవకాశం కల్పించాలని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. తన బృందంతో కలిసి మండలంలోని చౌదరివారి పల్లె పంచాయతీలోని వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, సాంబశివారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, పూజ శివయ్య యాదవ్, యర్రంపల్లి గంగరాజు, సురేంద్ర రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఓబుల్ రెడ్డి, బోలా శ్రీను, రఘు రామయ్య, శ్రీరాములు, చలపతి, గంగయ్య, నారాయణ తో పాటు పలువురు అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# భాకరాపేటలో ఘనంగా నడివీధి గంగమ్మ జాతర



సిద్ధవటం ఏప్రిల్ 29(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) పెద్దపల్లి పంచాయతీలోని బాకరాపేట బస్టాండు వద్ద వెలసిన శ్రీ నడివీధి గంగమ్మ అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా జరిగింది.గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతర కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు భారీ ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆలయానికి వేప మండలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి పసుపు కుంకుమ లతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు వండి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. సకాలంలో వర్షాలు కురవాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు.వైసిపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి అమ్మవారికి పూజలు నిర్వహించారు

# హస్తం గుర్తుకు ఓటెయ్యండి

## - మైదుకూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 29(తరణం విలేఖరి) : హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మైదుకూరు నియోజవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు ప్రజలను కోరారు. ఆయన బ్రహ్మంగారి మఠంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి తో సహ కారకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో కురబల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నల్లారి, మండిపల్లి

## అధికారంలోకి రాగానే బీసీ కులస్తులను అన్ని విధాల ఆదుకుంటా.. మండిపల్లి...





అన్నమయ్య ఏప్రిల్ 29 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోనిఆదివారం రాయచోటి మదనపల్లె రోడ్డు లో ఉండే అజయ్ రెసిడెన్సిలో కురబకులస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన లిరాజంపేట పార్లమెంటు ఎన్డీఏ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కురవలకు మరియు బీసీలకు తీరని అన్యాయం చేసిందని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు, రాబోయే ఎలక్షన్లలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయిచోటి అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన తనను, కమలం గుర్తుపై ఓటు వేసి రాజంపేట పార్లమెంటరీ స్థానం నుంచి పోటీ చేస్తున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో కురుబల కులస్తులు మరియు బీసీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# శ్రీ పోలేరమ్మ తల్లి దర్శనానికి వచ్చే ఆత్మీయులతో సమావేశం

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే యస్.రఘురామి రెడ్డి

## - యస్ఆర్ గోపీనాథ్ రెడ్డి



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 29(తరణం విలేఖరి) :గ్రామ దేవత పోలేరమ్మ దర్శనానికి వచ్చే బంధువులు, స్నేహితులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందని మాజీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త యస్ఆర్ గోపీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వేమారెడ్డి అన్నదాన సత్రం నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సభను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి యస్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొని క్షేమ సమాచారాలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం వచ్చిన బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు విందు భోజనాలను అందించడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి వందలాదిమంది పాల్గొనడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామిరెడ్డిని, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీరామరాజు, మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి అలాగే సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి మహిళా సదస్సు విజయవంతం చేయండి



(అనకాపల్లి.ఏప్రియల్29, తరణం ప్రతినిధి)తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో భాగంగా 30వ తేదీ సాయంత్రం 6 గంటలకు మహిళా సదస్సు పూడిమడక రోడ్డు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో డాక్టర్ బెనర్జీ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదస్సు అనకాపల్లి పట్టణం, అనకాపల్లి మండలం లో ఉన్న మహిళా సంఘ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయడానికి తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణులు మీ పరిధిలో ఉన్న వార్డుల్లో ఉన్న సంఘాలకు సమాచార అందించి పాల్గొనే విధంగా తెలుగుదేశం వార్డ్ ఇన్చార్జిలు మరియు జనసేన బిజెపి నాయకులు తెలుగు మహిళ నాయకులు విశేషంగా ప్రచారం చేసి సదస్సును విజయవంతం చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీఎం రమేష్ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పిలా గోవింద సత్యనారాయణ మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్రరావు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జనసేన పట్టణ శాఖ అధ్యక్షులు దూలం గోపి లోకసత్తా రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి బుద్ధ చంద్రావతి ఈ.నాగమణి టౌన్ మహిళా సమైక్య అధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి సిడిఎస్ మాజీ చైర్మన్ కోట్ని ఉమామహేశ్వరి 80 వార్డు ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు 81 మల్ల సురేంద్ర 82 పోలవరపు త్రినాథ్ 83 బొద్దపు ప్రసాద్ 84 మాదంశెట్టి నీలబాబు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పచ్చికోర రాము మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు గంజి సత్య రావు బిజెపి అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ బొద్దేడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటున్న మహిళా సదస్సు తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణులు విజయవంతం చేయవలసిందిగా వెంకటరావు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో నోబెల్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# డా.వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత ఎంఏ ఇంగ్లీష్ ఆన్లైన్ కోచింగ్



(విశాఖపట్నం.ఏప్రియల్29, తరణం ప్రతినిధి)డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఆంగ్ల భాషా విభాగం ఆధ్వర్యంలో ఏపీ పీజీ సెట్ ద్వారా డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎంఏ ఇంగ్లీష్ చదువుకొనుట కొరకు మే 01 నుంచి మే 31 వరకు ఉచితముగా ఆన్లైన్ కోచింగ్ ఇవ్వబడును,ఈ కార్యక్రమంకు సంబంధించిన గోడ పత్రికను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయ్ బాబు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్ కుమార్,ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ రావి రాణి ఎం ఏ,ఇంగ్లీష్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.పద్మ ప్రియ ఆంగ్ల విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎస్ వి రామారావు,డాక్టర్ సి వి ఎస్ రవీంద్రనాథ్ ,టి రామకృష్ణ పాల్గొన్నారు,ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలు కు ఈ నెంబర్లను 9247547541,7416223773 సంప్రదించగలరు.

30.04_Thur-Tharanam 1-8.qxd 4/29/2024 7:47 PM Page 5



# గచ్చిబౌలి డివిజన్ లో ఎమ్మెల్యేతో కలిసి ఇంటింటి వెళ్లి ప్రచారం

## మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ సాయి ఐశ్వర్య, సాయి వైభవ్ కాలనీ లలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం పాదయాత్రగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి వైభవ కాలనీ ప్రెసిడెంట్ పద్మావతి, సీనియర్ నాయకులు, మెంబర్లు ఏరియా కమిటీ మెంబర్లు, బూత్ ఇంచార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకుల, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు పట్ల ఖానాపూర్ మండల గ్రామాల్లో మాజీ ఎంపీలు నగేష్ రమేష్ ల ప్రచారం



ఖానాపూర్ ఏప్రిల్ 28(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ తో కలిసి బాదనకుర్తి,సుర్జాపూర్,మస్కాపూర్,గోసంపల్లె గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.. గ్రామాలలోని వీధులలో తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ, ఆప్యాయంగా పలకరిస్తూ, కమలం పువ్వు గుర్తును చూపిస్తూ ఓటేయాలని కోరతు ప్రచారాన్ని కొనసాగించారు..బాదనకుర్తి గ్రామంలో ఆటోలో కూచుని ప్రయాణీకులతో ముచ్చటించారు, సుర్జాపూర్ గ్రామాంలో మాజి ఎంపీ రాథోడ్ రమేష్ తో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రచారం నిర్వహించారు..ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోటికి చేరుకుని, ఉపాధి హామీ కూలీలతో ముచ్చటిస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటువేయాలని కోరారు. వికసిత్ భారత్ లక్ష్యంగా సుపరిపాలన అందజేస్తున్న నరేంద్రమోదీ గారిని మరో సారి ప్రధాని చేయడమే లక్ష్యంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్తిక్ కుమార్, సోనాలి వివాహ వేడుకలు, పాల్గొన్న..జర్నలిస్ట్ బి.కృష్ణ



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):వరుని స్వగృహము దగ్గర బాలాజీ కల్యాణి మండపంలో సురేఖ, శ్రీనాథ్ ల ఏకైక పుత్రిక సోనాలి వివాహము ఆదిత్యనగర్ వాసులు సువర్ణ, రవికుమార్ ల ప్రథమ పుత్రుడు చిరంజీవి కార్తిక్ కుమార్ తో వివాహం జరిగినది. ఈ వివాహ వేడుకలలో జర్నలిస్ట్ బి.కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ..నూతన దంపతులను ఆశీర్వదిస్తూ కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నీడగా ఉంటూ, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మీ వివాహ బంధాన్ని గట్టిగా ముడి వేసుకొని సమాజం దృష్టిలో ఆదర్శ దంపతులుగా నిలవాలని, ఒకరి మనసు ఒకరు తెలుసుకొని ఒకరినొకరు అర్థం చేసుకుని కడవరకు కలిసి బతకాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కాకల్ సత్యనారాయణ టీచర్, ముత్యమ్మ, వెంకటయ్య, గుండుమల్ల ఇ.వెంకట్ రెడ్డి, ఇ.విజయలక్ష్మి, ఇ.కృష్ణ రెడ్డి, తిప్పన్న, సుశీలమ్మ, లక్ష్మీ, మాధురి, శంకర్, ప్రవీణ్ కుమార్, అర్చన, ముకుందాం, అభిషేక్, నర్సింహ, పద్మావతి, యేస్వంత్, అక్షర, డాక్టర్ మోహన్ కుమార్, నాగిరెడ్డి, విజయలక్ష్మి, తాండూరు కృష్ణ, బంధువులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా నామినేషన్..ఐటీ ఉద్యోగి కటకం ఫణి ప్రసాద్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బరిలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఐటీ ఉద్యోగి నిలబడ్డారు. పలు ప్రముఖ ఐటీ కంపెనీలలో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పని చేసిన కటకం ఫణి ప్రసాద్ తన నామినేషన్ పత్రాన్ని జిల్లా ఎన్నికల అధికారికి దాఖలు చేసారు. సోషల్ జస్టిస్ పార్టీ తరపున ఆయన తన చేవెళ్ల లోక్ సభ స్థానానికి పోటీలో నిలిచారు. నామ పత్రం నిబంధనలను అనుసరించి ఉండటంతో జిల్లా ఎన్నికల అధికారులు ఆమోదించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఎస్సీ మ్యాథ్స్, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీఈడీ పూర్తి చేసిన కటకం ఫణి ప్రసాద్ తొలుత ఖైరతాబాద్లోని ఓ ప్రముఖ కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. ఐటీ సంబంధిత కోర్సులను అభ్యసించి ఐటీ రంగంలో అడుగు పెట్టి, కొంత కాలం అమెరికాలో ఐటీ ప్రొఫెషనల్గా బాధ్యతలు నిర్వహించారు. స్వదేశానికి విచ్చేసిన ఫణి ప్రసాద్ నగరంలోని ఓ ప్రముఖ కంపెనీలో అత్యున్నత స్థానంలో ఐటీ ఉద్యోగిగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. యువత రాజకీయాలలోకి రావాలన్న సంకల్పంతో పాటు సమాజంలో విద్య, వైద్యం సహా పలు రంగాలలో సమున్నత సంస్కరణలు తీసుకు రావాలన్నదే తన లక్ష్యమని అందుకే తొలి సారి పార్లమెంటు నియోజకవర్గానికి తన నామినేషన్ దాఖలు చేసినట్లు కటకం ఫణి ప్రసాద్ తెలిపారు. కాగా ఫణి ప్రసాద్ ఐటీ ఉద్యోగిగా పని చేస్తూ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, మానసిక పరివర్తనపై తరగతులను బోధించారు. తన స్వక్షేత్రంలో ఉత్పత్తి చేసిన తృణ ధాన్యాలను సైతం పేద పిల్లలకు పౌష్టిక ఆహారంగా ఫణి ప్రసాద్ అందించారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణప్రచారం



ఖానాపూర్ ఏప్రిల్ 28(తరణం బ్యూరో )ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే పటేల్ వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకుశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అత్రం సుగుణ గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు మండలంలోని సుర్జాపూర్ లో ఎంపీ అభ్యర్థి సుగుణక్క గెలుపు లక్ష్యంగా గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఐదు గ్యారంటీ కార్డు గురించి ప్రజలకు వివరించారు ఎంపీటీసి జంగిలి సరిత– శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతుందని అయితే ఎమ్మెల్యే ఎలక్షన్లలో వచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మళ్లీ ఎంపీ ఎలక్షన్లో ఇంకా నూతనంగా 5 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గాజులు శ్రీనివాస్, గుగ్లావత్ రాజేందేర్ సర్పంచ్, గ్రామ యూత్ అధ్యక్షులు మోర్తతి వంశీ, మండల పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేట్ మహేష్ సోన్న, శ్యామ్, మామడ శ్రీనివాస్, గాజుల గంగన్న, గాజుల నర్సయ్య,తదితరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

# అమీన్ పూర్ నుండి రికార్డు మెజార్టీ అందిస్తాం

## మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





పఠాన్ చేరు, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ అమీన్ పూర్ మున్సిపల్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్, ప్రజా ప్రతినిధులు, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో రికార్డు మెజార్టీ అందిస్తామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బాలాజీ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన అమీన్ పూర్ మున్సిపల్ మండల స్థాయి మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్, ప్రజా ప్రతినిదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ మాట్లాడుతూ..అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని అన్నారు. ప్రతి ఇంటికి తాగునీటి అందించడంతో పాటు, ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలో ఓటు హక్కు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త గడప గడపకు వెళ్లి గులాబీ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కడపత్రి తిలక్ రావు




ఖానాపూర్ ఏప్రిల్ 28(తరణం బ్యూరో )తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ తెలంగాణ జన సమితే నని నిర్మల్ జిల్లా అధ్యక్షులు కడపత్రి తిలక్ రావు అన్నారు గత 5 సంవత్సరాలుగా తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి..డబ్బులే కేంద్రంగా జరుగుతున్న నేటి రాజకీయాల్లో తెలంగాణ జన సమితి మాత్రం ప్రజలతో మమేకమై, ప్రజల సమస్యలను నిరంతరం రాజకీయ ఎజెండా మీద నీలపగలిగిందనిఅన్నారు . కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మీద అవిశ్రాంత పోరాటం చేసి.. భూనిర్వాసితుల పక్షాన పోరాడి వారికి ధైర్యంగా జన సమితి నిలబడిందిదని తెలిపారు ప్రజలు ఎదర్కొన్న అనేక సమస్యల మీద స్పందించి, వాటిని రాజకీయ ఎజెండా మీద నిలపడంలో జన సమితి ప్రధాన పాత్ర వహించిందని నేడు ఆరవ యేటా అడిగిన సందర్భంగా అన్నారు ప్రత్యేకంగా నిరుద్యోగ సమస్య మీద లోతుగా అధ్యయనం చేసి అనేక సదస్సులు నిర్వహించి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అంశంగా ఎజెండా మీద నిలిపిందని తెలిపారు..తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడగల ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి, రాబోయే రోజుల్లో పైసల రాజకీయాలను అధిగమించాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని, టి.జె.ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర సీఎం ఏ.రేవంత్ రెడ్డి సమక్షంలో, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

30.04_Thur-Tharanam 1-8.qxd 4/29/2024 7:47 PM Page 6



## కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరినకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో గల సుబాష్ చంద్ర బోస్ నగర్ నందు నాయకులు ఇమ్రాన్, చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని, మీకు అండగా మేము ఎల్లపుడు ఉంటామని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నల్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, యువకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వాహనా తనిఖీ 4,70,వేల నగదు పట్టివేత సీఐ సైదా రావు ప్రశంస




ఖానాపూర్ ఏప్రిల్ 29(తరణం బ్యూరో ) ఎన్నికల సందర్భంగా వాహన తనిఖీ లో భాగంగా నగదు 4 లక్షల 70వేలు పట్టివేసిన సిబ్బందిని ఖానాపూర్ సీఐ సైదా రావు ప్రశంశించారు మండలం లోని బాదంకుర్తి చెక్ పోస్ట్ వద్ద ఎస్ ఎస్ టి టీమ్ వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఏనుగుల రాములు 1లక్ష ఎండి బసిరుద్దీన్ 59,వేల 500కేండాబక్కయ్య 90వేలు బైరి అంజయ్య వద్ద 2,లక్షల 20వేలు మొత్తం 4,లక్షల 69వేల 500 ఎలాంటి పత్రాలు లేకుండా నగదు ఉండడం వల్ల,సీజ్ చేయడం జరిగిందని సీఐ సైదా రావు తెలిపారు , ఎస్ఎస్టి టీమ్ లో భాగంగా ఇంచార్జి టి . బాపు, సరే శ్రీనివాస్, హెడ్ కాన్స్టేబుల్ దైవాకర్, కాన్స్టేబుల్ రవి లు ఉన్నారని వీరిని అభినందించారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బిజెపి నాయకుల ప్రచారం

### గుండె గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలో గల మియాపూర్ డివిజన్ కృష్ణ సాయి కాలనీ లో 212, 13, 215, బూతు నెంబర్ లలో బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని, బీజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, మల్లేష్, రాము, నరేష్, హరీ, అజిత్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుని భారీ మెజార్టీతో గెలిపించాలి

### మంత్రి కొండ సురేఖ, నిర్మల జగ్గారెడ్డి, కాట శ్రీనివాస్ గౌడ్



పఠాన్ చేరు, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పిస్తాం చేరు నియోజకవర్గం లోని అమీన్ పూర్ మండలంలో పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కి మద్దతుగా కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహించిన ప్రచార ర్యాలీకి ముఖ్య అతిథులుగా మంత్రి కొండ సురేఖ, డిసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, పాల్గొని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడ గ్రామ ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్, వారి బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మన్నెవారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి):వికారాబాద్ పెండ్లి మడుగు గ్రామం వరుని స్వగృహము లో మన్నె జయమ్మ, మన్నె హన్మంతుల తృతీయ పుత్రిక మాధురి వివాహము కావలి అనసూజ, కావలి బాలయ్య ల కనిష్ట పుత్రుడు చిరంజీవి కావలి ప్రవీణ్ కుమార్ తో వివాహం జరిగినది. ఈ వివాహ వేడుకల్లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..నూతన దంపతులను ఆశీర్వదిస్తూ కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నీడగా ఉంటూ, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మీ వివాహ బంధాన్ని గట్టిగా ముడి వేసుకొని సమాజం దృష్టిలో ఆదర్శ దంపతులుగా నిలవాలని, ఒకరి మనసు ఒకరు తెలుసుకొని ఒకరినొకరు అర్థం చేసుకుని కడవరకు కలిసి బతకాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## 125,వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### 250 మందికిపైగా కంటి పరీక్షలు



(అచ్యుతాపురం,ఏప్రిల్29, తరణం ప్రతినిధి)బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ)తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారానేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 300మంది హాజరు కాగా 283మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది,ఉచిత కంటి వైద్య శిబిరంలో 182కి ఉచిత అద్దాలను అందించి మిగతా 92మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 20మంది కి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక, పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది,ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ %-% ఇండియా పార్ట్ నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, "బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం".బ్రాండ్ క్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు.

# కూటమి ఎన్నికల సమన్వయకర్తలు నియామకం







రాజంపేట. ఏప్రిల్. 29 (తరణం ప్రతినిధి)రాజంపేట కూటమి ఎన్నికల సమన్వయకర్తలుగా తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి వెంకట సుబ్బారెడ్డి, కమలాపురం కు చెందిన ప్రవీణ్ కుమార్ రెడ్డిలను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుంచి సోమవారం ఉత్తర్వులు అందాయి. వీరు ముగ్గురు కలిసి రాజంపేట కూటమిలో

ఉన్నటువంటి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు మధ్య, అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, బత్యాల చెంగల్ రాయుడు వర్గాల మధ్య సయోధ్య కుదిరించి అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగి కూటమి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విజయానికి కృషి చేయాలని టిడిపి అధిష్టానం నుంచి ఉత్తర్వులు జారీ చేసినట్లు టిడిపి శ్రేణులు తెలిపారు. ఈ నేపథ్యంలో మే 2వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కూడా రాజంపేట కు రానున్నారు. ఎన్నికల సమన్వయకర్తలుగా నియమితులైన చమర్తి జగన్మోహన్ రాజు, పోలి సుబ్బారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డిలు నారా లోకేష్ రాజంపేటకు వచ్చేలోపు కూటమి లో ఉన్నటువంటి నేతలందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చేందుకు రంగం లోకి దిగారు.

## న్యాయవాదులతో దామచర్ల ఆత్మీయ సమావేశం




ఒంగోలు 29 ( తరణం బ్యూరో)నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్ నందు న్యాయవాదులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం లో ఒంగోలు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఏమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్ , బొద్దులూరి ఆంజనేయులు , న్యాయవాదులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

# మాసాపేట ..జగనన్న సంక్షేమ పథకాల పూదోట...

**ఇంటింటా రెపరెపలాడుచున్న**
**జగనన్న సంక్షేమబావుటా...**
**అన్నమయ్య జిల్లా కేంద్రంగా మాసాపేట అభివృద్ధి...**
**మాసాపేటను నెంబర్ 1 చేస్తున్న మీ**
**మేలు మరువలేమంటున్న స్థానికులు...**
**శ్రీకాంత్ రెడ్డికి ,తోడుగా**
**నిలుస్తామంటున్న మాసాపేట ప్రజలు...**





అన్నమయ్య ఏప్రిల్ 29 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లో అభివృద్ధి ఎరగని మాసాపేటను, అసలే వ్యాపార అభివృద్ధి కనిపించని ఈ ప్రాంతానికి శ్రీకాంతుని కృషితో వెలుగులు వికసించాయి. ఫలితంగా మాసాపేట లో అన్నమయ్య జిల్లా కేంద్ర కార్యాలయాలు ఏర్పాటు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పరుగులు తీస్తోంది. రాయచోటి పట్టణంలో భాగంగా ఉన్న మాసాపేట మాండవ్య నది కారణంగా దూరంగా కనిపించేది. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రాయచోటి వాసుల హై లెవెల్ వంతెన నిర్మాణం పూర్తి చేసుకోవడంతో పట్టణంలో భాగమైంది. జిల్లా కేంద్రం ఏర్పాటు లో భాగంగా జిల్లా కలెక్టరేట్, ఎస్పీ ప్రధాన కార్యాలయాలతో పాటు సుమారు 30 జిల్లా కార్యాలయాలు మాసాపేటలో కొలువు తీరడంతో ఆ ప్రాంతం అభివృద్ధికి కేంద్రంగా మారింది. జిల్లా కేంద్రం ఏర్పాటు కాకమునుపు మాసాపేట ఏరియాలో రియల్ ఎస్టేట్ కనిపించేది కాదు. కానీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో జిల్లా కేంద్ర కార్యాలయాలు ఏర్పడడం ఆ ప్రాంత గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కుసుమాలు వెలిశాయి. మాసాపేట, గొల్లపల్లి, మునెప్పగారిపల్లి, రెడ్డి వారి పల్లి, వరిగ గ్రామాలతో పాటు, రామాపురం మండలంలోని బండపల్లి, కుమ్మరపల్లి పంచాయతీలకు ఎనలేని ఖ్యాతి నెలకొంది. ఫలితంగా ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషిని అనునిత్యం ప్రశంసిస్తుంటారు. రాయచోటి ని జిల్లా కేంద్రం చేయడం,అందులో మాసాపేట లో జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో మాసాపేట కు ప్రత్యేక గుర్తింపు, విలువ తెచ్చారని,మీ మేలు మరువ లేమంటూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కి ఇంటింటా ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు.ఒకప్పుడు రాయచోటి పట్టణంలో మాసాపేట చివరన ఉండి, అభివృద్ధిలో ఎంతో వెనుకబడి ఉ ఒడేదని, ఇప్పుడు పట్టణంలో మెయిన్ ప్రాంతంగా అభివృద్ధి చెందుతుండడం మీ చలువేనంటూ శ్రీకాంత్ రెడ్డిని ఇంటింటా ప్రజలు ప్రశంసించారు .మాసాపేటలో శ్రీకాంత్ రెడ్డి ప్రచారానికి విశేష స్పందన...మాసాపేటలో ఉదయం 6 గంటలకే స్థానిక నాయకులుతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యకర్తలు,అభిమానుల ఆధారాభిమానాల మధ్య, మహిళల కర్పూర హారతుల మధ్య ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది . కడపమెయిన్ రోడ్,వేంపల్లె మెయిన్ రోడ్, అయ్యవారప్ప పెట్రోల్ బంక్ మెయిన్ వీధులు,గంగమ్మ దేవలం వెనుక వీధులు,ఓల్డ్ ట్యాంక్ వీధి,బాట మాకుల వీధి వీధులలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరిస్తూ, ప్రజలకు మరింత సంక్షేమం , అభివృద్ధి ఫలాలు అందాలంటే మరోమారు జగన్ ను సీఎం చేయాలని కోరారు. వైఎస్ఆర్ సిపి తరపున ఎంఎల్ఏ అభ్యర్థి గా తనను, ఎంపీ అభ్యర్థిగా పివి మిథున్ రెడ్డి లను ఆదరించి ఆశీర్వదించాలని శ్రీకాంత్ రెడ్డి ఇంటింటా అభ్యర్థించారు మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, స్థానిక కౌన్సిలర్ ఆమ్మాజీ, కౌన్సిలర్లు సుగవాసి పద్మావతి,ఈశ్వర్ ప్రసాద్, నాయకులు జి ఎం డి ఇమ్రాన్, జి ఎం డి ఇర్షాద్, కో ఆప్షన్ సభ్యుడు అయ్యవారు రెడ్డి, అమీర్, జావీద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హోరూన్ బాష,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, ఫయాజ్ అహమ్మద్,రియాజ్, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్,గౌస్ ఖాన్, బిసి సెల్ విజయ భాస్కర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్,రౌనక్,ఆల్తాఫ్,జానం రవీంద్ర యాదవ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందాదుల్లా, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి జబీవుల్లా ఖాన్,అబుజర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,ప్రసాద్,బేపారి అసద్, ఇన్నాముల్లా,ఫైరోజ్, కిషోర్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, గుగ్గుటూరి ఇబ్రహీం, మొగల్ బావాజీ, అజ్మత్,మస్తాన్, ఇదాయతుల్లా, పొదలపల్లె అశోక్,కె టి సి యూసుఫ్, ఇస్లాం ఖాన్, ఇర్షాద్, ముజహీద్, అంజాద్,ఏ బి సి మస్తాన్,మన్సూర్,తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో వైసీపీ విస్తృత ప్రచారం

**- సంక్షేమ పథకాలే వైసిపి ప్రభుత్వానికి అండ**
**- వైసీపీ వైపే అన్ని వర్గాల ప్రజలు**
**- సామాజిక సేవలో నిమగ్నమైన వ్యక్తి అమరనాథరెడ్డి**



ఒంటిమిట్ట ఏప్రిల్ 29 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలంలో వైసిపి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి తనయుడు ఆకేపాటి భరత్ సోమవారం తండ్రి కోసం ఒంటిమిట్టలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భరత్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసీపీ వైపు ఉన్నారన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మంచి మనిషి ఆకేపాటి అమర్నాథరెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు. పదవులు ఉన్నా లేకున్నా నియోజకవర్గంలోని నేతలు, కార్యకర్తలు ,అభిమానులతో మమేకమై అనేక రకాల సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను అమర్నాథరెడ్డి నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజంపేట నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భరత్ వెంట ప్రచారంలో ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, మేకపాటి నందకిషోర్, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, గడ్డం నాగేశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, ఆకేపాటి శివారెడ్డి, నరవకాటిపల్లి శివారెడ్డి, నల్లగొండు సుబ్బారెడ్డి, ఇరగంరెడ్డి శ్రీకర్, శేషారెడ్డి, మస్తాన్, అజ్మతుల్లా, జాకీర్, అబ్బిరెడ్డి, ఇతర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలతో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిమాట మంత్రి



కమలాపురం, ఏప్రిల్ 29(తరణం విలేఖరి) జగనన్న ఐదేళ్ల ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని ఎమ్మెల్యే పి రవీంద్రనాథరెడ్డి అన్నారు,కమలాపురంనియోజకవర్గం కమలాపురంమండలం లెటపల్లి,చిన్నచెప్పలి,కొండాయపల్లి చదిపిరాళ్ల గంగవరం ,పొడదుర్తి పరిధి లో ఉపాధి కూలీలతో మాటామంత్రి నిర్వహించిన కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల పథకాలను ఇంటి ముంగిటికే తెచ్చిన వ్యక్తి జగనన్న అని కరోనా టైంలో కూడా ప్రజా పథకాలన్నీ కూడా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందించడం జరిగిందనిఅన్నారు.జననేత జగన్ అన్నఉపాధి పథకం కింద ఉపాధి కూలీల కోసం కొన్ని వేల కోట్లు మంజూరు చేశారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వస్తే కరువు ఆయన వెంటనే వచ్చేస్తుంది ఎందుకంటే చంద్రబాబు కరువు రెండు కవల పిల్లలు అప్పుడు ఉపాధి హామీ పనులు కూడా ఉండవు అని తెలియజేస్తూ రాబోయే ఎన్నికలలో ఎన్ని అధిక ఇన్ని సంక్షేమ పథకాలు ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఇంతమందికి మంచి చేస్తున్న జననేత జగనన్నకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రార్థించారు. ఆయన వెంట కమలాపురం మండలం వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.

# వైకాపా తో క్రైస్తవులకు మేలు జరుగుతోంది.

**మాట ఇస్తే నెరవేర్చే నాయకుడు జగన్మోహన్ రెడ్డి.**
**మేమంతా సిద్ధం సియం పాల్గొనే కలికిరి**
**బహిరంగ సభ కు పెద్ద ఎత్తున తరలి రావాలి.**
**వైయస్సార్సిపిఅన్నమయ్య జిల్లా క్రైస్తవ**
**విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు పిలుపు.**





మదనపల్లి ఏప్రిల్ 29, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైకాపా తోనే క్రైస్తవులకు మేలు జరుగుతోందని వైయస్సార్సిపిఅన్నమయ్య జిల్లా క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు అన్నారు. సోమవారం మదనపల్లి లో క్రిస్టియన్ కార్యవర్గ సభ్యులు మరియు పాస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ మాట ఇస్తే నెరవేర్చే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు.అలాగే చర్చిల నిర్మాణాలకు ప్రత్యేక నిధి మరియు సచివాలయాల పరిధిలో క్రైస్తవ పాస్టర్లకు వివాహం చేసే అనుమతులు, క్రైస్తవ మైనారిటీల సబ్ ప్లాన్ అమలు, పాస్టర్లకు ప్రతినెల గౌరవవేతనం, క్రైస్తవ కమ్యూనిటీ భవనాలు, నవరత్నాలు, పాస్టర్లకు గృహములు, క్రైస్తవ సమాధులతోట లకు పహారి గోడలు, సమాధులు స్థలములు తో పాటు అనేక విధాల క్రైస్తవులకు మేలు జరిగే కార్యక్రమాలతో రాబోతున్న వైకాపా ను ఈ ఎన్నికల్లో అందరం ముఖ్యమంత్రి కి అండగా నిలచి గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు. అన్నమయ్య జిల్లా లో క్రైస్తవులు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ కు ఓట్లు వేసి గెలిపించాలని క్రిస్టియన్ కార్యవర్గ సభ్యులను చర్చి పాస్టర్లను కోరారు. అన్నమయ్య జిల్లాలో మంగళవారం పీలేరు నియోజకవర్గం కలికిరిలో జరగబోవు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో కార్యవర్గ సభ్యులు జీవరత్నం, నాగరాజు విజయ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మందా శీనుతో సుగవాసి భేటీ



రాజంపేట. ఏప్రిల్. 29 (తరణం ప్రతినిధి)టీడీపీ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులుతో సోమవారం టీడీపీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం భేటీ అయ్యారు. మన్నూరులో మందా శీను నివాస స్థలం వద్ద సుగవాసి భేటీ అయ్యారు. మందా శీను ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి మేళ తాలాలతో మన్నూరు గ్రామస్థులు సుగవాసికి ఘనంగా ఆహ్వానం పలికారు. మహిళలు హారతి పట్టి సుగవాసిని పూలమాల, శాలువాతో మందా శీను ఘనంగా సన్మానించారు. తాను ఎన్నటికీ తెలుగు దేశం పార్టీ విధేయుడినేనని, ఈ ఎన్నికల్లో దళిత ఓటు బ్యాంకు పక్కకు పోకుండా కూటమి అభ్యర్థి సుగవాసిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా మందా శీను తెలియజేశారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే మంద శీనుకు పార్టీ అధికారం లోకి రాగానే సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని సుగవాసి బాలసుబ్రమణ్యం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు డి ఆర్ ఎల్ మణి, టిడిపి నాయకులు సంబావు వెంకట రమణ, కౌన్సిలర్ తుపాకుల అశోక్ కుమార్, దొంతం శివ, గుణకల చిన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇస్తే లక్కిరెడ్డిపల్లి అభివృద్ధి చేసి చూపిస్తా

**ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 29 తరణం విలేఖరి ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.లక్కిరెడ్డి పల్లె టౌన్ లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు బాణా సంచాలు పేలుస్తూ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ఆడపడుచులు కర్పూర హారుతులతో నీరాజనం పలికారు.గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని లక్కిరెడ్డిపల్లె ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని రాయచోటి నియోజకవర్గ ప్రజా,సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని ప్రజలను కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన తనను రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుకు ఓటు వేసి ఆదరించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ ముఖ్య నాయకులు,టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

30.04_Thur-Tharanam 1-8.qxd 4/29/2024 7:47 PM Page 8



# ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాప్ సెంటర్[సఖి]

## కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్



కడప, ఏప్రిల్ 29 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను(సఖి) విజిట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఒకే చోట అనేక సేవలు కలవు అని అన్నారు. రిజిస్టర్స్ ను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం ,మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం ,తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి అని అన్నారు. గృహహింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు ,యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు , బాల్య వివాహాలు, కిడ్నాప్లు , సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు , వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చు అని అన్నారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం గురించి వివరించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మహిళలకు 181 ఉమెన్ హెల్ప్ లైన్, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 100 పోలీస్ హెల్ప్ లైన్ మొదలగు టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ ఫీజు నేడే చివర తేదీ

## -ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య



కడప ఏప్రిల్ 29 (తరణం విలేకరి) ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి ఏప్రిల్ 30.4.2024. చివరి తేదీ అని ఆర్ ఐ ఓ బండి వెంకటసుబ్బయ్య అన్నారు.కావున ఈ అవకాశాన్ని అందరు విద్యార్థులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టితోనే రాష్టం అభివృద్ధి

## ఎన్నికల ప్రచారంలో దేశాయి నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్



కర్నూల్ ఏప్రిల్ 29 తరణం బ్యూరో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి, అదేశాలమేరకు ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ రొజు నందవరం మండలం లొని జగ్గాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు ప్రజల యోగక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి యే ద్యేయంగా పెట్టుకొన్న తెలగుదేశం పార్టి సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని దేశాయ్ నెట్వర్క్ అదినేత మండల టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్ మరియు క్లస్టర్ ఇంచార్జి ఖాసీంవలి, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గపురం టిడిపి నాయకులు బోయ నరసింహులు, కొట్టాల రంగన్న, జి గొపాల్, మల్లేష్ మరియు మాజీ సర్పంచు రామన్న గౌడు, హలహర్వి దావీదు దేశాయ్ యూత్ అద్యక్షులు సాదిక్, తోట పాండు, నాగలదిన్నె యువ నాయకులు సలీం, దస్తగిరి మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# రాజంపేట పార్లమెంటు స్థానానికి ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

## -అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు
## -జిల్లా ఎన్నికల అధికారి , రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యం. అభిషిక్త్ కిషోర్





రాయచోటి, ఏప్రిల్ 29(తరణం బ్యూరో)రాయచోటి కలెక్టరేట్లో సోమవారం రాజంపేట పార్లమెంట్ స్థానానికి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ మేరకు నేడు 24- రాజంపేట పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి మరియు పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యం. అభిషిక్త్ కిషోర్ నిర్వహించారు. పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్లలో 20 మంది అభ్యర్థులను అర్హులుగా గుర్తించి ఉండగా, అందులో నేడు ఇద్దరు తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటున్నట్లు రిటర్నింగ్ అధికారికి అభ్యర్థులు తమ సమ్మతిని సమర్పించారు. పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 18 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అనంతరం రిటర్నింగ్ అధికారి చాంబర్లో అభ్యర్థులకు గుర్తులను కేటాయించే కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం అధికారులు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం సందర్భంగా... ఈ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు రాయచోటి కలెక్టరేట్ నందు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు .(24) - రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 20 మంది అభ్యర్థులకు గాను 2(ఇద్దరు) అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా 18 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు .(125) - రాజంపేట నియోజకవర్గానికి సంబంధించి 14 మంది అభ్యర్థులకు గాను 2(ఇద్దరు) అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.(128) - రాయచోటి నియోజకవర్గానికి సంబంధించి 18 మంది అభ్యర్థులకు గాను 3(ముగ్గురు) అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.(162) - తంబళ్లపల్లె నియోజకవర్గానికి సంబంధించి 12 మంది అభ్యర్థులకు గాను ఒక అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకోగా 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.(163) - పీలేరు నియోజకవర్గానికి సంబంధించి 12 మంది అభ్యర్థులకు గాను ఎవ్వరు నామినేషన్లను ఉపసంహరించుకోనందున 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు (164) - మదనపల్లి నియోజకవర్గానికి సంబంధించి 15 మంది అభ్యర్థులకు గాను ఎవ్వరు నామినేషన్లను ఉపసంహరించుకోనందున 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.(127) - కోడూరు(ఎస్సీ) నియోజకవర్గ వివరాలు రావాల్సి ఉంది అని జిల్లా ఎన్నికల అధికారి , రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యం. అభిషిక్త్ కిషోర్ అన్నారు.

# నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

## -కడప పార్లమెంటు బరిలో 14 మంది అభ్యర్థులు
## -జిల్లా ఎన్నికల అధికారి , కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి



కడప, ఏప్రిల్ 29 (తరణం బ్యూరో)నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు అనంతరం కడప పార్లమెంట్ నియోజకవర్గానికి 14 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని జిల్లా ఎన్నికల అధికారి మరియు (21)- కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.విజయ్ రామరాజు తెలిపారు.సోమవారం కడప కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మరియు (21)- కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.విజయ్ రామరాజు అధ్యక్షతన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరిగింది. కడప పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల త్రిరస్కరణ/ ఉపసంహరణ అనంతరం.. మొత్తం 14 మంది అభ్యర్థులు బరిలో నిలిచారన్నారు అని అన్నారు. బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి గంగాధర్ గౌడ్, నామినేషన్ వేసిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరం.....

## -ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పనితీరు ప్రశంసనీయం....
## -రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం, ఐఆర్ఎస్ (రిటైర్డ్)







రాయచోటి, ఏప్రిల్ 29( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరమని, ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం, (ఐఆర్ఎస్) (రిటైర్డ్) పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాల్ నందు జాతీయ ఎన్నికల కమిషన్ చే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులుగా నియమింపబడ్డ నీనా నిగం (ఐఆర్ఎస్) (రిటైర్డ్), జిల్లాకు కేటాయించబడిన సాధారణ పరిశీలకులు ఓం ప్రకాష్ బంకర్, (ఐఏఎస్), ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్ (ఐఆర్ఎస్), ఎస్.జి.మూన్, (ఐఆర్ఎస్), వైభవ్ శుక్ల (ఐఏఎస్) లకు అన్నమయ్య జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ..... ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఎం సి సి, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఈవీఎం ల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ ల నిర్వహణ, ఎం సి ఎం సి తదితర అంశాలకు నోడల్ ఆఫీసర్లను కేటాయించామని వారికి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మరియు విడుదల చేసిన డబ్బు, మద్యం తదితర అంశాలపై ఆమెకు వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ.... భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎన్నికలలో పోటీ చేయబోయే ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన అవకాశాలు ఉండాలని అటువంటి సమాన అవకాశాలను కలిగించడంలో ఎన్నికల సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి తదితర బృందాల నిఘా ఏర్పాట్లు బాగున్నాయని వీటిని ఇలాగే కొనసాగించాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎన్నికలకు సన్నద్ధత సంతృప్తికరంగా ఉందని, ఎన్నికలకు కేటాయించిన సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని, ఇదే సన్నద్ధతను ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశం అనంతరం, సార్వత్రిక ఎన్నికల కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ను రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం (ఐఆర్ఎస్), (రిటైర్డ్) పరిశీలించి, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.